తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
30 జూన్ 2025



# నాంపల్లి నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లు

## ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు వెల్లడించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రైళ్లను నడిపించనున్నట్లు పేర్కొంది. ఈ ప్రత్యేక రైళ్లు జులై 2 నుంచి 25వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తాయని తెలిపింది.

హైదరాబాద్-కన్యాకుమారి (07230) రైలు జులై 2 నుంచి 23 వరకు నాలుగు ట్రిప్పులు నడుస్తుందని.. ప్రతి బుధవారం సాయంత్రం 5.20 గంటలకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఈ రైలు నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి.. శుక్రవారం వేకువ జామున 2.30 గంటలకు కన్యాకుమారి స్టేషన్‌కు చేరుకుంటుందని చెప్పింది. ఇక కన్యాకుమారి-హైదరాబాద్ (07229) రైలు జులై 4 నుంచి 25 వరకు రాకపోకలు సాగిస్తుందని పేర్కొంది. ప్రతిరోజు శుక్రవారం ఉదయం 5.30 గంటలకు బయలుదేరి.. మరుసటిరోజు సాయంత్రం 2.30 గంటలకు నాంపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుందని చెప్పింది. ఈ రైలు రెండు మార్గాల్లో సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూర్, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరు, కాట్పడి, తిరువణ్ణామలై, విల్లుపురం, చిదంబరం, మయిలదుతురై, కుంభకోణం, తంజావూర్, తిరుచిరాపల్లి, దిండిగుల్, కొడైకెనాల్, మధురై, విరుదునగర్, సాతూర్, కోవిల్‌పట్టి, తిరునల్వేలి, నాగర్ కోయిల్ స్టేషన్లలో రైలు ఆగుతుందని తెలిపింది. రైలులో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ క్లాస్ బోగీలు అందుబాటులో ఉన్నాయని.. ప్రయాణికులు రైలును ఉపయోగించుకోవాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది.

## సంచారజాతులవారికి దుస్తులు, స్వెటర్లు, ఔషధాలు



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** హైదరాబాద్ రోడ్ల పక్కన ఫుట్ పాత్ ల మీద జీవనం సాగిస్తున్న నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలకు దుస్తులు, స్వెటర్లు పంపిణీ చేసి, వివిధ రుగ్మతలతో బాధపడుతున్నవారికి ఔషధాలు అందించామని స్మై ఫౌండేషన్ తెలిపింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్. వై. సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని, సభ్యులు రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూన్ 29 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ మండల ఆర్య వైశ్య మహాసభ నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమము గాజులరామారంలోని సత్య గౌరీ కన్వెన్షన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జగద్గిరిగుట్ట ప్రాంతంలో కన్యకా పరమేశ్వరి ఆలయానికి 2000 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. కుల సంఘాల అభివృద్ధికి తన వంతు మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కుత్బుల్లాపూర్ మండలం అధ్యక్షులు ఎన్నికైన వాస శ్రీనివాసులు గుప్తా, కార్యదర్శిగా ఇంద్రసేన గుప్తా, కోశాధికారి సోమిశెట్టి పవన్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పరమేష్ గుప్తా, జగద్గిరిగుట్ట ,షాపూర్ నగర్ సూరారం ,గాజులరామారం ,చింతల్ ,సుచిత్ర, సుభాష్ నగర్ ,ఆర్యవైశ్య సంఘాల నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రియాల్టర్ మాయ

## వసతులు నిల్.. ఆదాయం ఫుల్



**ఆర్మూర్,జూన్ 29 (జనంసాక్షి) :** రియల్ ఎస్టేట్ వ్యాపారి చేస్తున్న మాయాజాలానికి అమాయక ప్రజలు బలవుతున్నారు.వెంచర్ బ్రోచర్లు,వెంచర్ అనుమతి కోసం డీటీసీపీకి దరఖాస్తు చేశామని,తప్పుడు సమాచారంతో ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారు.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి మోసపూరిత రియల్ ఎస్టేట్ వ్యాపారం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది.నిబంధనల ప్రకారం లేఅవుట్ ఒక వెంచర్ ను అభివృద్ధి చేయడానికి మొదటగా డీటీసీపీ ఆమోదం కోసం టీజీ-బీపాస్ కు దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాస్థాయి లేఅవుట్ కమిటీ ఆ స్థలాన్ని పరిశీలించి సంబంధిత ధ్రువపత్రాలు సవ్యంగా ఉన్నాయని భావిస్తే తాత్కాలిక ఆమోదం జారీ చేస్తుంది.రెండేళ్లలో లేఅవుట్ యజమాని నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలి.విద్యుత్ సదుపాయం,తాగునీటి వసతి కల్పించాలి. లేఅవుట్ లోని పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలి.సౌకర్యాలన్ని పూర్తి చేసిన తదుపరి అధికారులు లేఅవుట్ ను పరిశీలించి వెంచర్లో భవన నిర్మాణ అనుమతులను అధికారులు జారీ చేస్తారు. 18 రకాల వసతులు, పూర్తి సదుపాయాలు కల్పించాకే ప్లాట్ కొనుగోలుదారులకు అమ్మకం చేయాల్సి ఉంటుంది. ఇలాంటి నిబంధనలు ప్రజలకు తెలియక రియల్ ఎస్టేట్ వ్యాపారి మోసాలకు బలవుతున్నారు.ఆ రియల్టర్ గతంలో నెలకొల్పిన రెండు మూడు వెంచర్లలో సైతం వసతులు కల్పించకుండానే తన ఆదాయ మార్గాన్ని ఫుల్ గా పెంచుకుంటూ రియాల్టర్ ఆదాయాన్ని పెంచుకున్నాడు. వెంచర్ లో అరకొర వసతులతో ప్రజల్ని నట్టేట ముంచుతున్న రియాల్టర్ పై అధికారులు నజర్ వేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి



**యాలాల్ జూన్ 29 ( జనం సాక్షి ) :** తాండూర్ మండలంలోని నారాయణ పూర్ గ్రామంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారి ఆదేశాలతో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ పనులను చేపట్టడం జరిగింది. గ్రామంలోని లబ్ధి దారులు ఎంతో సంతోష కరమైన వాతావరణం లో ఇండ్ల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లోపంచాయతీ కార్యదర్శి రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉప్పరి రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు వడ్ల నాగరాజు, యు. నర్సింలు. బాల్ రెడ్డి, బి. నర్సింలు, యాదప్ప. యు. కుమార్. వెంకటప్ప కే. వెంకటప్ప మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మొయినాబాద్ జనంసాక్షి జూన్ 29:** మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలో 2004-5 ఎస్ఎస్సి చదువుకున్న విద్యార్థుల్లో 20 సంవత్సరాల తర్వాత కలిసి వారి వారి ఆనందాలను పంచుకున్నారు. ఆదివారం నాడు మండలంలోని ఓ ఫామ్ హౌస్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని వారి సంతోషాలను వారి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఒకరినొకరు సంతోషిస్తూ వారి ఆనందాలకు అవధులు లేవుఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులలో ముఖ్యులైన రామకృష్ణ రమేష్ శ్రీనివాస్ మల్లేష్ వారి ఆధ్వర్యంలో గత రెండు నెలల నుంచి శ్రమించి వారి వారి అస్తవ్యస్త పసిగట్టి ఏకం చేసినందుకు పూర్వ విద్యార్థులు ఎంతో సంతోషించారు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయు లను శాలలతో సన్మానం ఘనంగా సత్కరించారు.

# నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తాం

ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ జూన్ 29 (జనంసాక్షి) :** నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను దశలవారీగా అభివృద్ధి పరుస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో 91 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పరచిన పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని శివారు ప్రాంతం మొదలుకొని అన్ని ప్రాంతాలను దశలవారీగా అభివృద్ధి పరచడం జరుగుతుందని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలను వెచ్చించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచామని పేర్కొన్నారు. బృందావన్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా సదుపాయం, వీధి దీపాల ఏర్పాటు, పార్కు అభివృద్ధి పరచడం లాంటి పనులను చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేయడానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కాలనీవాసులు ఐకమత్యంతో ఉండి కాలనీని అభివృద్ధి పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బృందావనం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్




అధ్యక్షులు రవి గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణ కుమార్ రాజు, కోశాధికారి జోగారావు, సంయుక్త కార్యదర్శి నవీన్, కార్యనిర్వాహక కార్యదర్శి వంశీ, సలహాదారులు రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రమేష్, శ్రీనివాస్, విశ్వనాథం, జిలాని, రిత్విక్, రాజశేఖర్, కె ఎస్ఆర్ సురేంద్ర, రాజేష్, సత్తి కోడ, హరి కృష్ణ, ఫిరోజ్, రవీందర్ రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కార్తీక్, మురళి, సుబ్బయ్య, సతీష్, ప్రవీణ్ వామ్మో ఇంకా టిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపతి మాధవరెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, తోకల నగేష్, మాధవ రెడ్డి, నదీమ్ రాయి, యేసు, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, శ్రీదేవి రెడ్డి పాల్గొన్నారు.

## రాజ్యాంగం జోలికొస్తే పుట్టగతులు ఉండవు

- రాజ్యాంగం మార్చేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రలు
- బోడుప్పల్లో 332వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్

**బోడుప్పల్ జూన్ 29 (జనంసాక్షి) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 332వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రాష్ యాదవ్,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి,కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్ రాపోలు శంకరయ్య,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బొమ్మక్ రమేష్ తదితరులు పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కోసం అనేక కష్టనష్టాలను భరించి తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీ




యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్,బిజెపి ప్రభుత్వం మార్చేందుకు చేస్తున్న కుట్రలను ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ తిప్పి కొడుతున్నారని, రాజ్యాంగం జోలికొస్తే ఏ పార్టీ అయినా ఏ నాయకుడైనా సహించేది లేదని వజ్రేష్ యాదవ్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎక్కిరాల లక్ష్మీనరసయ్య,నేడునూరి బ్రహ్మయ్య,వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీవాసులు బట్టు దేవేందర్ ,ఆటో యూనియన్ అధ్యక్షుడు చిర్ర కుమార్, ఈశ్వర్, జనార్ధన్,పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

- మాజీ డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్,జూన్29(జనంసాక్షి):** అమ్మవారికి ప్రీతికరమైన ఆషాడ మాసంలో కొలిచిన వారికి కొంగు బంగారం గా అమ్మవారు కరుణిస్తుందని మాజీ డిప్యూటీ మేయర్ పూల పల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆషాడ మాసం బోనాలు సందర్బంగా మొదటి వారంలో 1వ వార్డు శివ సాయి నగర్ ఫేజ్ 1 కాలనీ వాసులు బోనాల ఉత్సవాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, స్థానిక మాజీ కార్పొరేటర్ తలారి చంద్ర శేఖర్ లు హాజరయ్యారు. ఈ బోనాల ఉత్సవాల్లో పోతురాజు నృత్యాలు శివశక్తుల డబ్బు మేళాల మధ్య అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల అంటే నెలరోజుల పండుగ అని ప్రకృతి వైపరీత్యాలు వ్యాధులనుండి రక్షించమని గ్రామ దేవతలకు మొక్కుకొని బోనం సమర్పించడం తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాల ఆచారమని, ఈ బోనాల ఉత్సవాలలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో బోనాల పండుగ ఉత్సవాలను కలిసికట్టుగా ఐక్యమత్యంగా జరుపుకోవాలని దానికి తన సహాయ సహకారాలు అందజేస్తానని భరోసా కల్పించారు.

## విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో మన ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు అదుర్స్





**బొంరాస్ పేట,జూన్ 29 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండలం నాందార్ పూర్ గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున ఒగ్గు కళాకారుల బృందం 20 మంది సభ్యులు తెలంగాణ ప్రభుత్వం,భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో ఆదివారం నిర్వహించిన ఒగ్గుడోలు ప్రదర్శన,విన్యాసాలు అందరిని అబ్బురపరిచి ఆకట్టుకున్నాయి. అనంతరం అమ్మవారికి బంగారు బోనం సమర్పించడం జరిగిందని ఒగ్గు కళాకారుల సంఘం అధ్యక్షుడు ఒగ్గు బీరప్ప తెలిపారు. తమకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వం,భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణకు ఒగ్గు కళాకారులు ఒగ్గు బీరప్ప,కిష్టప్ప,శివ,మల్లేష్,నరేష్, నవీన్,మహేష్, నితిన్,అరుణ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప్పల్ లో పోచమ్మకు కుమ్మరుల తొలి బోనం

- ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జూన్ 29 (జనంసాక్షి):** ఉప్పల్లో బోనాల సందడి మొదలైంది. ఆదివారం పోచమ్మకు కుమ్మరులు తొలి బోనం చేశారు. కుమ్మరుల తొలి బోనంకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుమ్మరి పెద్దలతో కలిసి ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గుమిడెల్లి నారాయణ ,గుమిడెల్లి యాదయ్య ,గుమిడెల్లి మల్లేష్, భాస్కర్ ,బుల్లెట్ కృష్ణ, గుమిడెల్లి రాజు,గుమిడేలి మహేష్,పొట్లూరి కృష్ణ,పొట్లూరి వెంకటేష్,పొట్లూరి శ్రీనివాస్,మహేష్,సదాసాయి భిక్షపతి, గుమిడేలి శ్రీనివాస్,గుమిడెల్లి అశోక్,నర్సింహ,మశెట్టి రాఘవేంద్ర,,సాయి,రవి,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్ల ఏర్పాటు

- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**కేశంపేట, జూన్ 29 (జనంసాక్షి) :** మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు గులాం తాహెర్ పటేల్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీర్ పటేల్ రైతు వేదికకు వెళ్లే రోడ్డు మార్గం లో సొంత నిధులతో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కోకుండా లై ట్లు ఏర్పాటు చేసినట్టు సమీర్ పటేల్ తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఐమాక్స్ లైట్ల ఏర్పాటుతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గుర్తుతెలియ వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి

**కుత్బుల్లాపూర్ జూన్ 29 (జనంసాక్షి) :** గుర్తు తెలియని కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటన సంబంధించిన వివరాలు స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. దుండిగల్ నివాసి ఆకుల భరత్ (39) గండి మైసమ్మ నుండి తన ద్విచక్ర వాహనం నెంబరు టీజీ 08 4829 గల వాహనంపై గండి మైసమ్మ నుండి దుండిగల్ వైపు వెళ్తుండగా గుర్తు తెలియని కారు ఢీకొనడంతో మృతి చెందాడు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ల్యాప్‌టాప్ నీ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ జూన్ 29 (జనంసాక్షి):** చిలుక నగర్ డివిజన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రేణుక ముదిరాజ్ కూతురు సంధ్య సాంస్కృతి ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతుంది. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంధ్యకి ల్యాప్‌టాప్ నీ వారి నివాసానికి వెళ్లి అంద జేశారు. ఈ సందర్బంగా ఎమ్మె ల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన స్వంత నిధులతో పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న గుడి మధుసూధన్ గారిని అందరూ స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు ముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుక నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.